ప్రజాజ్యోతి
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
వరంగల్
శుక్రవారం 02-05-2025
పేజీలు : 11



# ఆకతాయిలు చేసిన పనికి.. చేతికి అందిన పంట అగ్గి పాలు..

**ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**

**పోలీసులకు ఫిర్యాదు.. నిందితులను గుర్తించాలని డిమాండ్**

**దామెర, మే 01 (ప్రజాజ్యోతి)::** ఆకతాయిలు చేసిన పనికి చేతికి అందిన పంట అగ్నికి ఆహుతి అయ్యింది. హనుమకొండ జిల్లా దామెర మండలం తక్కళ్లపాడు గ్రామానికి చెందిన దాడి బిక్షపతి తన వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంట వేశాడు. అట్టి మొక్కజొన్న కంకులను గత రెండు రోజులుగా కూలీలతో తీయించి సంచులలో నింపాడు. ఇదిలా ఉండగా గురువారం రోజున కుటుంబ సమేతంగా ఓ శుభకార్యానికి వెళ్ళాడు. ఇది గమనించిన దుండగులు అతని పంట చేన్లో నిప్పు అంటించి వెళ్లిపోయారు. ఆకతాయిలు చేసిన పనికి చేతికి అందిన పంట అంతా బూడిదయింది. మొక్కజొన్న పంటతో పాటు వ్యవసాయ భావిలోని మోటార్ పైపులు, విద్యుత్ పవర్ వైర్లు అగ్నికి అహుతయ్యాయి. శుభకార్యం ముగించుకొని గ్రామానికి వచ్చిన బిక్షపతి కుటుంబ సభ్యులకు గ్రామంలోని పలువురు జరిగిన సంఘటన తెలియపరచడంతో వ్యవసాయ భావి వద్దకు చేరుకున్నారు. అప్పటికే మొక్కజొన్న పంట అంతా బూడిదయింది. ఈ సంఘటన చూసి బిక్షపతి కుటుంబ సభ్యుల విలపించారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నుండి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు. గ్రామంలోని పలువురు ముఖ్య నాయకులు కాలి బూడిదైన బిక్షపతి మొక్కజొన్న చేనును పరిశీలించి తమ సానుభూతిని తెలియపరిచారు. సుమారుగా నాలుగు లక్షల నష్టం జరిగినట్టు బిక్షపతి పత్రిక విలేకరులకు తెలియపరిచాడు.






# ఎల్ఆర్ఎస్‌కు మరో అవకాశం

**వరంగల్, మే 1:** రాష్ట్ర ప్రభుత్వం లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుదారుల ప్రయో జనం కోసం ఏప్రిల్ నెలాఖరు వరకు వన్ టైం సెటిల్‌మెంట్ చేసిన వారికి 25 శాతం రాయితీ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. వివిధ కారణాలతో ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకో లేకపోయారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ మూడు రోజుల పాటు గడువు పొడిగించింది. ఈ నెల 3వ తేదీలోపు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారికి వన్ టైం సెటిల్‌మెంట్ కింద 25 శాతం రాయితీ ప్రకటించింది. ఎఫ్‌టీఎల్, నిషేధించిన సర్వే నంబర్లు మినహా ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ రెగ్యులరైజేషన్ ఫీజు నిర్ణయించారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న దరఖాస్తుదారులు మే 3వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే రిబేటు వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

**విస్తృతంగా ప్రచారం చేసినా..**

25శాతం రాయితీపై అవగాహన కల్పించేందుకు అధికారులు గత నెల 1వ తేదీ నుంచి విస్తృతంగా ప్రచారం జరిపారు. మున్సిపాలిటీల్లో ఎల్ఆర్ఎస్ మేళాలు నిర్వహించారు. ప్లాట్లు, వెంచర్ల యజమానులతో సమావేశమై రాయితీ గురించి వివరించారు. వార్డు ఆఫీసర్లతో ఫోన్లు చేయించారు. దరఖాస్తుదారుల ఫోన్ నంబర్లకు మెసేస్‌లు పంపారు. హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు. అయినా ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. కాగా రాయితీ గడువు గత నెల 30వ తేదీతో ముగియడంతో దరఖాస్తుదారుల అభ్యర్థన మేరకు మరో మూడు రోజులు పొడగిస్తూ సర్కారు నిర్ణయం తీసుకుంది.

# అభివృద్ధిపై ఎమ్మెల్యే నాయిని సమీక్ష...

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 01, ప్రజా జ్యోతి** వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ల సమక్షంలో రెవెన్యూ, కుడా, ఆర్ అండ్ బీ, స్కిల్ డెవలప్మెంట్, ఇతర శాఖల అధికారులతో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజక వర్గం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇంటేగ్రేటెడ్ మోడల్ స్కూల్ ఏర్పాటు, కాజీపేట బస్టాండ్, కాజీపేట దర్గా ఆర్వోబీ, తదితర అభివృద్ధి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థల భవనాలకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలని, ఆ భూముల సర్వే రిపోర్ట్ ను అధికారులు అందజేయాలన్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ బావు సింగ్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలి

**సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి పిలుపునిచ్చారు**



**చెన్నారావుపేట మే 01(ప్రజా జ్యోతి)**
మేడే సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో మరియు గ్రామాలలో చెన్నారావుపేట, పాపయ్యపేట, ఉప్పరపల్లి, లింగగిరి, లింగాపురం, ఎర్ర జెండలు ఆవిష్కరణల సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ చికాగోనగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన విరోచిత పోరాటంలో కార్మికులు అసువులు బాసిన సందర్భంగా ఆనాడు కార్మికుల హక్కులకు గుర్తుగా ఎర్రజెండా వెలిసిందని ఆ పోరాటం కాలక్రమేనా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టిందని కార్మికులతో 24 గంటలు పనిచేసే దాస్య సుంకలాల నుండి కార్మిక వర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మేడే అని ఆ మేడేను కార్మిక వర్గం ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని వారి హక్కులకు భంగం వాటిల్లిన సందర్భంలో ఆ ప్రభుత్వాల మీద పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు భారతదేశానికి స్వతంత్రం వచ్చే 76 వసంతాలు గడిసిపోతున్న కేంద్రంలో 11 సంవత్సరాల కాలంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఫ్యాక్టరీలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తుందని అలాగే బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల శ్రమదోపిడి పెరిగిందని పెట్టుబడిదారీ వర్గాలకు కార్మికుల శ్రమను అదనంగా దోచిపెట్టడం కోసం కార్మిక చట్టాల సవరణతో పాటు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న పని గంటల తగ్గింపును ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచిన ఘనత ఈ బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు గ్రామపంచాయతీ కార్మికులు ఆశాలు అంగన్వాడి ఇతర రంగాల కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచకపోవడం దారుణమని అన్నారు అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ రైతు కూలీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల శ్రమ శక్తిని దోచుకు తింటున్నాయని పాలకవర్గంలో ఉన్నవాళ్లు వేల కోట్ల రూపాయలు సంపాదనకు తెగబడుతూ ప్రజలను అడ్డ విరుస్తూ రాజకీయ పబ్బం కడుపుకోవడం కోసం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను జో కొడుతున్నారని సంక్షేమ పథకాలు ఏ రోజు పేదలకు న్యాయం చేసేటివి కావాలని తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రజలు వెంపర్లాడకుండా దీర్ఘకాలిక సమస్యల సాధన కోసం రాబోయే రోజుల్లో విప్లవాన్ని జయప్రదం చేసుకోవడం కోసం ప్రజలందరూ ఐక్యంగా పోరాడి వారి హక్కులను కాపాడే కార్మిక వర్గానికి రాజ్యాధికారాన్ని ఇస్తే సమస్యలు పరిష్కారమవుతాయి అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ , చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జనార్దన్ రెడ్డి , బిల్లా భూపాల్ రెడ్డి, సిఐటియు నాయకులు అబ్బదాసి అశోక్ , కాట స్వామి , లచ్చక్క, రామక్క, సాంబయ్య, ఎల్ల స్వామి, సరిత, మమత, యశోద, రాజ్యలక్ష్మి, సప్న, వెంకటమ్మ, యాకయ్య, శ్రీను, రాజు, భాస్కర్, సుధాకర్, చెరలు, సరోజన, కూలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

**- సిపిఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు - భూపాలపల్లి లో ఘనంగా మేడే వేడుకలు**



**భూపాలపల్లి రూరల్, మే 1 (ప్రజాజ్యోతి)**
కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విధానడాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో 500 మంది కార్మికులతో పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి జయశంకర్ విగ్రహం, అంబేద్కర్ విగ్రహం మీదుగా తిరిగి పార్టీ కార్యాలయానికి చేరుకున్న అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు హాజరై మాట్లాడారు . మే డే సందర్భంగా 198 గ్రామాలలో 12 మండలాలలో మేడే వారోత్సవాల సందర్భంగా 200 జెండాలు ఎగరవేశారని తెలియజేశారు. అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ముఖ్యంగా నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 మార్చి 18న న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ వర్కర్స్ కన్వెన్షన్ 2025 మే 20న సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇచ్చామని తెలిపారు. ఈ సమ్మెను మన రాష్ట్రంలో అలాగే మన జిల్లాలో జయప్రదం చేయాలని , కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నదనన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం ఆందోళన పోరాటాలతో లేబర్ కోడెల అమలును గత ఐదు సంవత్సరాలుగా నివారించగలుగుతున్నామన్నారు. 2025 26 బడ్జెట్లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని, సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి అసమానతలు, ఆరోగ్యం, రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, ఆకుదారి రమేష్, వంగాల విజయలక్ష్మి, గడప శేఖర్ లతోపాటు మెట్టు కొండ లక్ష్మి, సిహెచ్ రవికుమార్, రాజేందర్, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేసిన అంగన్వాడి టీచర్లు



**పర్వతగిరి, మే 01 (ప్రజాజ్యోతి)**
పర్వతగిరి మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ సిఐటియు ఆధ్వర్యంలో మండల అంగన్వాడి టీచర్లు మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి బాణాసంచా పెలుస్తూ విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు మాసాని అనిత, మాజీ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రుక్మిణి మాట్లాడుతూ ఐసిడిఎస్ స్థాపించి 50 సంవత్సరాలు గడిచిన చరిత్రలో మొట్టమొదటిసారిగా మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వడం జరిగింది. ఐ సి టి యు పోరాట ఫలితమే ఎన్నో సంవత్సరాల నుండి పోరాడుతుండగా ఈరోజు ప్రభుత్వం దిగివచ్చి మే నెల అంతా వేసవి సెలవులు ప్రకటించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పర్వతగిరి మండల అంగన్వాడి టీచర్లు ఆయాలు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల లీడర్లు స్వరూప సామ్రాజ్యం పద్మా ప్రేమలత సరిత అరుణ ఆయాలు విజయ రాజేశ్వరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే

**నర్సంపేట,మే1,ప్రజాజ్యోతి**



ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా నర్సంపేట లోని ద్వరకపేట లో కార్పెంటర్ సంఘం వద్ద ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి, కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు కాసివోజ్యుల బ్రహ్మాచారీ లు జెండా ఆవిష్కరణ చేసి అనంతరం గోవర్ధన్ మీయపురం మాట్లాడుతూ. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ వ్యాప్తంగా కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ,పని గంటలు,పెంచుతూ,శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని,ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ప్రయోజనాల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు ఎల్లవేళలా కాపడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వచెర్ల రమణాచారి, సుధాకర్,వాసుదేవ చారి,ఆలుగోజు వెంకటనారాయణ, రాజముకుందం,పాల్గొన్నారు.ఇదే విధంగా మధన్న పేటలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం ,రమేష్ , కమ్మపెల్లి లో తాపి వర్కర్స్ యూనియన్ అద్యక్షుడు ప్రవీణ్ తో పాటు వివిధ కార్మిక సంఘాలు ఏఐటీయూసీజెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.

## ఏవివి వాకర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**- ముఖ్యఅతిథిగా హాజరైన సివిల్స్ ర్యాంకర్ సాయి శివాని**

**వరంగల్ సిటీ, మే01 (ప్రజాజ్యోతి):**



ఏవివి వాకర్స్ గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి హరి ప్రసాద్ అయ్యగారి ఆధ్వర్యంలో గురువారం ఏవిపి కళాశాల వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏవివి కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ డా. చందా విజయ్ కుమార్ మరియు విశిష్ట అతిథిగా ఆల్ ఇండియా 11 సివిల్స్ ర్యాంకర్ సాయి శివాని హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందా విజయ్ కుమార్ మాట్లాడుతూ చలివేంద్రం అనేది ఎండాకాలంలో బాటసారుల దాహం తీర్చడానికి ఉపయోగపడుతుం దన్నారు. సాయి శివాని మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అన్నిటికంటే ఉత్తమమైన సేవ అని ప్రతి ఒక్కరూ తమ వంతు సమాజానికి సేవ చేయాలని కోరారు. మానవ సంబంధాలు పెంచుకోవాలని కోరారు. ఒక లక్ష్యంతో క్రమశిక్షణతో కఠోర శ్రమతో, అంకితభావంతో ఎవరైతే చదువుతారో వారు తప్పకుండా ఉన్నత స్థానంలో ఉంటారని వారు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో చందా శ్రీకాంత్, వాకర్స్ ప్రెసిడెంట్ సుధాకర్, మనోహర్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడిమాల శ్రీనివాస్ రావు, రాజు, ధనుంజయ, విశ్వేశ్వర్, వెంకటస్వామి, జంజం కరుణాకర్, రవ్వ శ్రీను, కొమరవెల్లి రవి కుమార్, పూర్ణచందర్, రఘువీర్, వెంకటేశ్వర్లు, సారంగపాణి, సంపత్, శ్రీనివాస్, కుమారస్వామి, బరుపాటి గోపి మహిళా వాకర్స్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి**



**చెన్నారావుపేట మే 1 (ప్రజా జ్యోతి)**
చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గుల్లపల్లి అశోక్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక భరోసా అందించడానికి గ్రామ ప్రజల సహకారంతో వాట్సప్ గ్రూప్ ద్వారా సేకరించిన 86 వేల రూపాయలను గురువారం గ్రామ ప్రజలతో కలిసి అందజేసిన ఉప్పరపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి అలాగే పులి దేవేందర్. మృతుడి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి గ్రామ ప్రజలందరూ మీకు ఎల్లవేళలా తోడుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, దొమ్మటి కార్తీక్, గుల్లపల్లి రమేష్ ,ఉద్యమకారుడు ఊడుగుల సాంబయ్య ,గుల్లపల్లి విజేందర్, ఆకుల సుమన్, గుల్లపల్లి నాగరాజు, గుల్లపల్లి మధు, గుల్లపల్లి శ్రీకాంత్, గుల్లపల్లి రాములు, గునిగంటి రమేష్ ,పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తితో కార్మికులు ముందుకుసాగాలి

**- కార్మిక నాయకుడు పానుగోతు రాంలాల్ - మరిపెడ మండలంలో ఘనంగా మేడే వేడుకలు**



**మరిపెడ,మే01(ప్రజాజ్యోతి)**
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంతో ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించి అరుణ పతాకాలను ఎగురవేశారు. మున్సిపాలిటీ కేంద్రం లోని సివిల్ సప్లై గోదాంల వద్ద నిర్వహించిన మేడే వేడుకకు కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్ ముఖ్య అతిథిగా హాజరై ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యల సాధనకై చైతన్యవంతులై పోరాటాలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలోహమాలీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లుట్ల నారాయణ,పి.వెంకన్న, అంజి,ఏం వెంకన్న,పి.రమేష్,పి.నరేష్,పి హనుమంతు,భద్రు, బి.వెంకన్న,ఎన్ కార్తీక్,ఎన్ వెంకటేష్,ఏం యాకయ్య, మధు,జె.వెంకన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.
ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రామికులు వెట్టి చాకిరి నుంచి విముక్తి పొందిన రోజు మే 1 అని,అధిక పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతూ, సమాన పనికి సమాన వేతనాన్ని కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న రోజు మేడేగా జరుపుకోవడం జరుగుతుందని భవన నిర్మాణ సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు ధరావత్ వెంకన్న అన్నారు. గురువారం ప్రపంచ 139వ మే డే వేడుకలు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షుడు వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తొలుత మండలంలోని 300 మంది కార్మికులకు టీ షర్టు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న కార్మికులు సంఘటితంగా ఉండాలన్నారు. సమస్యల సాధనకు కలిసి పోరాడాలన్నారు. అనంతరం ధరావత్ తండాలో నిర్వహించిన మేడే వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా యువ నాయకులు నూకల అభినవరెడ్డి, కార్మిక నాయకుడు పానుగోతు రాంలాల్ హాజరై కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దుండి వీరన్న, సంఘం ఉపాధ్యక్షుడు మల్సూర్, కృష్ణ మూర్తి, మురళీ, బానోతు వీరన్న,గంజి శ్రీను, వెంకట్రావు, గుంటి సీను, కార్మికులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నిరంతర పోరాటాలతోనే హక్కుల సాధన**

**- సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**

శ్రామికులకు హక్కుల కు వారికి కావాల్సిన హక్కులను సాధించుకోవాలని, వామపక్షాలు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ఏక తాటికే వచ్చి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాల ద్వారా సాధించుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. గురువారం 139వ మేడేను పురస్కరించుకుని మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షుడు, మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మండల సిపిఐ సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్, సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, ఏఐటీయూ నాయకులు నారాయణ, అంజి, వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

**మునిసిపాలిటీలో రెపరెపలాడిన ఎర్రజెండా..**

సిఐటియు, కార్మిక అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 12 సెంటర్లతో పాటు ఆయా గ్రామాల్లో మేడే వేడుకలను ఘనంగా నిర్వ హించి జెండాలను ఎగురవేశారు. బస్టాండ్ సెంటర్లో మండల ఆటో యూనియన్ నాయకుడు షేక్ మక్సూద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మరిపెడ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా జెండా ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బోర గంగయ్య, కోశాధికారి నాగేష్, కోటి, సైదులు, అశోక్, రాజు, వెంకన్న, వీరన్న, తదితరులు పాల్గొన్నారు. శాంతి థియేటర్ సెంట ర్ మార్బుల్ సంఘం అధ్యక్షుడు పఠాన్ అహ్మద్, మాజీ ఉపాధ్యక్షుడు పఠాన్ యాకుబ్, కోశాధికారి రమేష్, షేక్ జానీ, తదితరులు మేడే వేడుకలు నిర్వహించారు.

# మే డే స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి



**మరిపెడ,మే01(ప్రజాజ్యోతి)**
మరిపెడ మండలం స్థానిక బస్టాండ్ సెంటర్లో మేడే139వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల్ వీరయ్య పాల్గొని ప్రసంగించారు. మే డే స్ఫూర్తితో హక్కులు నిలబెట్టుకోవడం కోసం అదనపు సౌకర్యాల కోసం మరింత ఉధృతంగా ఐక్య పోరాటాలు చేయడమే మన ముందున్న కర్తవ్యం ఒక కార్మిక వర్గ పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్మిక హక్కుల కోసం నిలబడుతుందన్నారు. భారతదేశ కార్మికులు రానున్న కాలంలో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోబోతున్నారు కేంద్రంలోని బిజెపి నాయకత్వంలో ప్రభుత్వం వచ్చి కార్మిక ఫాసిస్టు స్వభావంతో దాడి చేస్తుంది అన్నారు. ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు అన్ని తరగతుల ప్రజల జీవన విధానంలో జోక్యం చేసుకుంటున్నాయి భారత రాజ్యాంగం కల్పిస్తున్న ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యం లౌకికతత్వం స్ఫూర్తి దెబ్బతిస్తుంది అన్నారు ప్రధానంగా రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు పని హక్కు సమిష్టి తత్వం నీరుగార్చుతుందని మత.సామరస్యాన్ని దెబ్బతీసి కార్మిక వర్గంలో చీలికలు తీసుకువచ్చి పెట్టుబడిదారులకు ప్రయోజనం కలిగిస్తుందని ఈ నేపథ్యంలో మేడే సందర్భంగా పలు అంశాలను పరిశీలించాలని అన్నారు మేడే అంటే అందరికీ గుర్తుకొచ్చేది ఎనిమిది గంటల పని దినం కోసం జరిగిన పోరాటం ఆనాడు 1886 మే 1 నుండి 4వ తేదీ వరకు చికాగో నగర న ఎనిమిది గంటల పని కోసం కార్మికులు పోరాడుతుంటే పోలీసు కాల్పులు బాంబు దాడులు నాయకుల ఉరీ తలతో ఏరిపెక్కిన ఎర్రజెండా విశ్వవ్యాప్తంగా ప్రతిఘటన పోరాటలు తీవ్రం చేసింది 8 గంటల పని దినం సాధించుకుంది కొన్ని గంటల తగ్గింపు కోసం చేసే పోరాటం నిజమైన వర్గ పోరాటం అని కారల్ మార్క్స్ నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షులు కొండ ఉప్పలయ్య గారు మరిపెడ మండల సిపిఎం కార్యదర్శి గుండగాని మధుసూదన్ గారు 5 మండల కార్యదర్శి దొంతు మమత,మండల కమిటీ సభ్యులు బాలల రాజన్న,బోడపట్ల రాజశేఖర్,కందాల రమేష్,అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణ,మహిళా సంఘం నాయకులు ఎల్లమ్మ,పార్టీ సీనియర్ నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి షేక్ షరీఫ్,వడ్లకొండ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు

**మరిపెడ,మే01(ప్రజాజ్యోతి)**




మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందినటువంటి విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో చదువుతున్న బి.మౌనిక 564/600 మార్కులు సాధించి మండల స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది.బి.భానుప్రియ 562/600 మార్కులు సాధించి మండల స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు 45 మందికి గాను 45 మంది ఉత్తీర్ణులు అవ్వడమే కాకుండా 26 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించారు. 15 మంది విద్యార్థులు 450 కి పైన మార్కులు సాధించారు. ముగ్గురు 400 మార్కుల సాధించారు. ఇట్టి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భాస్కర రావు జన విజ్ఞాన వేదిక స్టేట్ కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్ సమన్వయ మరియు ఉపాధ్యాయులు బి వీరేందర్, ఐ నవీన్, ప్రసాద్,మల్లన్న ,వీరిని అభినందించి సన్మానించారు.

## వేసవి సెలవులు మంజూరుపై అంగన్వాడీ టీచర్ల హర్షం..

**- టీఎన్జీఓస్ యూనియన్ ములుగు**

**జిల్లా ఆధ్వర్యంలో మంత్రికి ఘన సన్మానం**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు మే 1వ తేది నుండి వేసవి సెలవులు ప్రకటించింది. సెలవుల్లో చిన్నారులు,గర్భిణీలు బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ద్వారా గుడ్లు ఇతర సరుకులు సరఫరా జరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (టిఎన్జీఓస్ అనుబంధం) ములుగు జిల్లాఅధ్యక్షురాలు ఎనగందుల సునీత,అంగన్ వాడీ టీచర్లు,టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు,జేఏసీ చైర్మన్ పోలు రాజు ఆధ్వర్యంలో గురువారం మంత్రి దనసరి అనసూయ సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శాలువా,పూలదండ టోపీతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అంగన్వాడీ టీచర్లకు వేసవి సెలవులను మంజూరు చేసి టేక్ హోమ్ రేషన్ అమలు చేయడం చాలాసంతోషంగా ఉందని అంగన్వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య,అంగన్వాడీ యూనియన్ అంగన్వాడీ టీచర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గాలివానకు హోటల్ ధ్వంసం

**- రెండు లక్షల ఆస్తి నష్టం**

**భూపాలపల్లి రూరల్, మే 1 (ప్రజా జ్యోతి)**



భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని మంజూరు నగర్ లో గాలివాన బీభత్సవానికి ఒక హోటల్ ధ్వంసం అయింది. జిల్లాలో ప్రకృతి ప్రకోపానికి అనేక ఇండ్లు నేలమట్టం అయ్యాయి. బుధవారం రాత్రి వీచిన జోరు గాలివాన బీభత్సానికి జిల్లా కేంద్రంలోని మైసమ్మ గుడి వద్ద వున్న రాజు గారి పల్లె రుచులు హోటల్ పూర్తిగా ధ్వంసం కాగా భారీగా ఆస్తి నష్టం సంభవించింది. హోటల్ పై కప్పు పూర్తిగా ధ్వంసం కావడంతో హోటల్ లోని సామాగ్రి పూర్తిగా దెబ్బతిన్నది. దీనితో హోటలే జీవనధారంగా జీవిస్తున్న ఆ కుటుంబం దిక్కుతోచని స్థితికి చేరుకుంది. ఈ ప్రకృతి విపత్తు తో హోటల్ యజమానికి సుమారు 2లక్షల రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. హోటలే జీవనాధారంగా బతుకుతున్న తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని హోటల్ యజమాని వేడుకుంటున్నారు.

# మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్



**నర్సంపేట,మే1,ప్రజాజ్యోతి**
మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ పిలుపునిచ్చారు.మేడే సందర్భంగా నర్సంపేట పట్టణంలో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 14 సెంటర్లలో ఎర్ర జెండలు ఆవిష్కరణల కార్యక్రమాన్ని చేయడం జరిగింది. అనంతరం అంబెడ్కర్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ. చికాగోనగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన వీరోచిత పోరాటంలో కార్మికులు అసువులు బాసిన సందర్భంగా ఆనాడు కార్మికుల హక్కులకు గుర్తుగా ఎర్రజెండా వెలిసిందని ఆ పోరాటం కాలక్రమేనా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టిందని, కార్మికులతో 24 గంటలు పనిచేసే దాస్య సుంకలాల నుండి కార్మిక వర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మేడే అని ఆ మేడేను కార్మిక వర్గం ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని, వారి హక్కులకు భంగం వాటిల్లిన సందర్భంలో ఆ ప్రభుత్వాల మీద పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చే 76 వసంతాలు గడిసిపోతున్న కేంద్రంలో 11 సంవత్సరాల కాలంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను ఫ్యాక్టరీలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తుందని అలాగే బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల శ్రమదోపిడి పెరిగిందని పెట్టుబడిదారీ వర్గాలకు కార్మికుల శ్రమను అదనంగా దోచిపెట్టడం కోసం కార్మిక చట్టాల సవరణతో పాటు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న. పని గంటల తగ్గింపును ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచిన ఘనత ఈ బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ఆశాలు అంగన్వాడి ఇతర రంగాల కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచకపోవడం, దారుణమని అన్నారు అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ రైతు కూలీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల శ్రమ శక్తిని దోచుకు తింటున్నాయని పాలకవర్గంలో ఉన్నవాళ్లు వేల కోట్ల రూపాయలు సంపాదనకు తెగబడుతూ ప్రజలను అడ్డు విరుస్తూ రాజకీయ పబ్బం కడుపుకోవడం కోసం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను జో కొడుతున్నారని సంక్షేమ పథకాలు ఏ రోజు పేదలకు న్యాయం చేసేటివి కావాలని తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రజలు వెంపర్లాడకుండా దీర్ఘకాలిక సమస్యల సాధన కోసం రాబోయే రోజుల్లో విప్లవాన్ని జయప్రదం చేసుకోవడం కోసం ప్రజలందరూ ఐక్యంగా పోరాడి వారి హక్కులను కాపాడే కార్మిక వర్గానికి రాజ్యాధికారాన్ని ఇస్తే సమస్యలు పరిష్కారమవుతాయి,అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు,గడ్డమీద బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్,ఎండి ఫరీదా,వజ్జంతి విజయ, బిట్ర స్వప్న,కలకోటి అనిల్, ఉదయగిరి నాగమణి, నాయకులు జగన్నాథం కార్తీక్, గణిపాక ఇంద్ర, యాకలక్ష్మి, విలియం కేరి, లక్క రాజు, ఉదయగిరి సరిత, ఐటిపాముల వెంకన్న, కొండి మల్లన్న,పైస గణేష్, మహేష్, దాసరి నరేష్, పాశం శ్రీలత, బాబు ప్రశాంత్, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం!

### భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**నర్సంపేట,మే1,ప్రజాజ్యోతి**
నర్సంపేట పట్టణంలో 139వ మే డే ఉత్సవాలు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రుద్రారపు పైడయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా 1988 సంవత్సరంలో స్థాపించిన భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు లక్క చంద్రయ్య లక్క కొమురయ్య గారాల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట పట్టణ మాజీ సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి, అడ్వకేట్ పింగిలి మాధవరావు, హాజరై నాయకుల విగ్రహాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని అన్నారు అనంతరం మేడే జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతగిరి రవి జండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కేంద్రా కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందని ఈ కారణంగా కార్మికుల పనిగంటలు ఇష్టం వచ్చిన రీతిలో యాజమాన్యాలు పెంచుకోవచ్చని వేతనాలు అడిగే హక్కు లేకుండా పోతుందని కార్మికులకు పని భద్రత ఆరోగ్య భద్రత ఎలాంటి హక్కులు లేకుండా ఈ నాలుగు లేబర్ కోడ్ ల



ద్వారా అమలు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఇలాంటి కార్మిక వ్యతిరేక చట్టాలను కార్మికులంతా ఐక్యమై పోరాటాల ద్వారానే వెనక్కి కొట్టాలని పిలుపునిచ్చారు మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్మిక చట్టాలను రక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడులక్క నరేందర్, ఉపాధ్యక్షులు ఓదెల చంద్రయ్య, దేవాన్ల రాంబాబు,సహాయ కార్యదర్శులు నెలకంటి కుమారస్వామి, పులిచేరి గోపి,కోశాధికారి కందికొండ రాజు, ప్రచార కార్యదర్శి పాలకుర్తి మధు, మాజీ అధ్యక్షులు సామల స్వామి, జినుకల సారంగం, సామల స్వామి, సభ్యులు లక్క సాయి బాబా, లక్క కృష్ణ, జినుకల రాములు, రవి రాజు, కార్తీక్ పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారిగా వీరభద్రయ్య భాద్యతలు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 01 (ప్రజాజ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న నారాయణ రావు ఏప్రిల్ 30వ తేదీన పదవి విరమణ చేయగా,
ఆయన స్థానంలో డివిజనల్ పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న వీరభద్రయ్య పూర్తి అదనపు బాధ్యత లు అప్పగించారు. నూతన జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వీరభద్రయ్య గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధిలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి పంచాయతీలో శుభ్రతకార్యక్రమాలు సమర్ధవంతంగా అమలవ్వాలని సూచించారు.

# భళా..విద్యార్థులు..!

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




నర్సంపేట,మే1,ప్రజాజ్యోతి
నర్సంపేట మం డలంలోని ఇటుకాలపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభను చాటారు. తాళ్లపల్లి నికిత 530 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. బోరగాని మనస్విని 528, ఎండీ. చాందిని 527, బీ రుచిత 521 తరువాతి స్థానాల్లో ఉన్నారు. దాదాపుగా పది మందికి పైగా 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ఉన్న వసతులతోనే ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఇటుకాలపల్లి పాఠశాల నడుస్తుండటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు పీ రమాదేవి ఆధ్వర్యంలో అభినందించారు. పట్టుదలతో మరింత కృషి చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ శ్రీమతి పొన్నం మహేశ్వరి, సీనియర్ ఉపాధ్యాయులు కిరణ్, సుధాకర్, రఘుపతి, వెంకటయ్య, పూర్వ విద్యార్థి మొదటి బ్యాచ్ టాఫర్ నాంపల్లి మురళీధర్, సీఆర్పీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో లో సత్తా చాటిన శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల

**వరంగల్ తూర్పు మే 01 ప్రజాజ్యోతి**



వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి (ఎస్.ఎస్.సీ) పరీక్షా ఫలితాల్లో స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. మొత్తం విద్యార్థులు 38 అందులో బాలురు 22,బాలికలు 16మంచి ఫలితాలు సాధించారు,
అందులో మొదటి ర్యాంకర్ నోముల నవనీత, రెండవ ర్యాంకర్ రణధీర్, మూడవ ర్యాంకర్ విజయ్ కుమార్,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూస నరేంద్ర స్వామి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని అందిపుచ్చుకుంటూ ఒత్తిడి లేని వాతావరణంలో క్రమశిక్షణ, సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు. తమ విద్యాసంస్థలో ఎక్కువ శ్రద్ధతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. విద్యార్థులను అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి బృహత్తరమైన పద్ధతిలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.ఈరోజు పాఠశాల ఉపాధ్యాయులు అందరితో కలసి సమావేశం ఏర్పాటు చేసారు సమావేశం లో ఉపాధ్యాయులు అందరిని మరుసటి వారం నుండి వారంలో మూడు రోజులు మూడు విభాగాలుగా చేసి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న మౌలిక సదుపాయాలను ప్రైవేటు పాఠశాలలను మించి ఫలితాలను సాధిస్తున్నామని ప్రజలకు వివరించి తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు బాట చూపించాలని ప్రజలను కోరాలని ప్రధానోపాధ్యాయులు పూస నరేంద్ర స్వామి కోరారు ఈ అఖండ విజయాన్ని సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి,లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ దేవరాజు,అంజయ్య,నరేందర్ సంపత్,సుహాసిని,స్వప్న,సుజాత ధనలక్ష్మి,భవాని తదితరులు పాల్గొన్నారు.

# నల్ల చట్టాలను రద్దు చేయాలి

**వామపక్ష నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, బొల్లం అశోక్**



తొర్రూరు, మే 1 (ప్రజా జ్యోతి)
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వర్గ ప్రయోజనాలను నష్టపెట్టే నల్ల చట్టాలను రద్దు చేయాలని మేడే సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు బొల్లం అశోక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం 139వ మే డే సందర్భంగా తొరూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంలో సిపిఐ ,సిపిఎం, సిఐటియు, ఏఐటియుసి, మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు .వివిధ కూడళ్లలో ఎర్రజెండాలు ఆవిష్కరించి, కార్మికులు పెద్ద ఎత్తున గాంధీ సెంటర్ నుండి, బస్టాండ్ మీదుగా, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు ఊరేగింపు నిర్వహించారు. మండలంలోని కంఠా, అమ్మపురం ఖానాపురం గుర్తూరు కపూర్య తండా గోపాల గిరి గ్రామాలలో జెండాల ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష నాయకులైన తమ్మెర విశ్వేశ్వరరావు, బొల్లం అశోక్, ఎండి యాకూబ్, ఓమ బిక్షపతి ,బందు మహేందర్, జమ్ముల శ్రీను, గణపురం లక్ష్మణ్, సోమిరెడ్డి లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వాపక్ష భావజాలాన్ని తుడిచిపెట్టడం కోసం, ప్రయత్నాలు చేస్తూనే, అందులో భాగంగా మూడు లేబర్ కోర్టు చట్టాలను తీసుకొని వచ్చి, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నేలరాసే ప్రయత్నాలు చేస్తున్నది. దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే 8 గంటల పని దినాన్ని తుడిచి పెట్టాలని ,ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో 12 గంటల పని దినాలను, మతోన్మాద బీజేపీ ప్రభుత్వాలు తీసుకొని వస్తున్నాయి. అంతేకాకుండా కార్మిక వర్గాన్ని నష్టపెట్టే చట్టాలను తీసుకొని వచ్చి, కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసి ,నయా పెట్టుబడిదారీ వ్యవస్థను తీసుకురావడం కోసం తన ప్రయత్నాలు చేస్తున్న విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇటువంటి చట్టాలను రద్దు చేయడం కోసం దేశవాపిత సమ్మెను ఈ నెల 20వ తారీకు నాడు కార్మిక సంఘాలు భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం తలవగ్గి ప్రమాదకరమైన కార్మిక వర్గ ప్రయోజనాల నష్టపరిచే నల్ల చట్టాలను రద్దు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటరెడ్డి, మార్గ సాంబయ్య, తాళ్ల వెంకన్న,బోరా స్వామి, ధరావత్ యాకన్న, తిమ్మిడి రవి, మంగళపల్లి మల్లయ్య, వెంకన్న, ఎల్లయ్య, పెయింటర్ యూనియన్ నాయకులు మహేందర్ మహేష్ నాగరాజు, మార్బుల్ యూనియన్ నాయకులు పండిత్ శర్మ, హమాలీలు దయాకర్, ఎల్లయ్య, దొమ్మటి సోమయ్య, ఉమా గాని యాకయ్య, జితేందర్, నజీర్, అమీర్,ఏకాంతం, సివిల్ సప్లై హమాలీలు, వెలిసాల ప్రభాకర్ పల్లె సైదులు బజార్ హమాలీలు, వీరన్న,వెంకన్న, దూడయ్య యాకయ్య, బిక్షపతి, యాకయ్య, భవన నిర్మాణ కార్మికులు, మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిక్షపతి, శ్యామ్, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం 26వేలు ఇవ్వాలి




తొర్రూరు, మే 1 (ప్రజాజ్యోతి)
దేశంలోని కార్మిక వర్గానికి ఎనిమిది గంటల పని అమలు చేస్తూ కనీస వేతనం 26,000 ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. 139 వ మేడే న పురస్కరించుకొని గురువారం తోరూర్ లో కార్మిక ర్యాలీ నిర్వహించారు. ముందుగా మున్సిపల్ కాలం నుండి ప్రారంభమైన ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు సాగింది. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాల మూలంగా పెరిగిన దరలను దృష్టిలో పెట్టుకొని కార్మిక వర్గానికి కనీస వేతనాలు ఇవ్వాలని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై పనిభారం మోపటానికి ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచుతుందని, ఆదివారం తదితర సెలవు రోజులలో కూడా పని చేయించుకోవచ్చని నూతన లేబర్ కోడ్ లో పేర్కొనటం కార్మిక వర్గాన్ని అదనంగా దోచుకోవటానికి అవకాశం ఇవ్వటమేనని అన్నారు. 2016 లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు. రోజురోజుకు కార్మికుల ఆరోగ్యం శారీరక దృఢత్వం మంచి ఆహారం మానసిక ఉల్లాసాలను దూరం చేస్తున్న మోడీ నాలుగు లేబర్ కోడ్స్ అమలు ద్వారా కార్మిక ద్రోహం చేయనున్నారని అన్నారు. ఒకవైపు పేదరికం నిరుద్యోగం నిరుద్యోగం పేదరికం వలసలు ఆకలి చావులు పెరుగుతుంటే అంబానీ ఆదానీ లాంటి కార్పొరేట్ కంపెనీల ఆస్తులు రెట్టింపు అవుతున్నాయని అనేక ప్రభుత్వ నివేదికలు ఘోషిస్తున్న మోడీకి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 73 కనీస వేతనాల జీవోలను రాజపత్రం విడుదల చేయకుండా తస్కారం చేయటం పరిశ్రమ అధిపతులకు, యజమానులకు లబ్ధి చేకూర్చటం తో పాటు గా కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. జీవోలపై రాజ పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే 60 లక్షల మంది రాష్ట్ర కార్మిక వర్గం ఉద్యమ బాట తప్పదని బాట పట్టక తప్పదని హెచ్చరించారు.ఎనిమిది గంటల పని కోసం అమెరికాలోని చికాగో మహానగరంలో ఐదుగురు కార్మికుల ప్రాణత్యాగాలతో అమలులోకి వచ్చిందని మనస్ఫూర్తితో నేడు దేశ కార్మిక వర్గం ఐక్యంగా సంఘటితంగా చైతన్యాన్ని పెంపొందించుకొని పోరాటాలు ఉదృతం చేయాలని వారు పేర్కొనచ్చారు. మున్సిపల్ కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షుడు మంగళపెల్లి రామస్వామి, రిక్షా ఎగుమతి హమాలీ యూనియన్ గద్దెపై వడ్లకొండ లచ్చయ్య, ఆర్టీసీ డిపో వద్ద కే సంపత్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద కొత్తపల్లి రవి టీయుసిఐ జెండాలను ఆవిష్కరించారు. చింతలపల్లి, వెలికట్టె మడూరు ,హరిపిరాల, కర్కాల గోపాలగిరి ,మాటేడు తదితర గ్రామాలలో టియుసిఐ జండాలను కార్మిక వర్గం ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు కే సంపత్, శ్రీ రామ్ పుల్లయ్య ఎండి షరీఫ్ పాడియా బీకు, అర్పపల్లి వెంకన్న, గుండాల సోమ నరసయ్య యాకయ్య శ్రీను మల్లేష్ బానోతు బాలు, లక్ష్మీ వెంకటమ్మ, యాకమ్మ, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ మృతులకు నివాళి

**- కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన దివ్యాంగులు**

వరంగల్ సిటీ, మే 01 (ప్రజాజ్యోతి):



కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడుల వల్ల ప్రాణాలు కోల్పోయి అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి నగరంలోని మండి బజార్ నుండి పోచమ్మ మైదాన్ జంక్షన్ కొరకు దివ్యాంగులు కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడల రమేష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి దికొండ సాయిరాం, కమిటీ సభ్యులు బైల గోపి, చెన్నూరి మహేష్, ఎండి సాదిక్, బందారి మహేందర్, రాగి వేణుగోపాల్, మండల అశోక్, పోరండ్ల సంపత్, అంకం సంపత్, రమేష్, రజిని మరియు అనేకమంది దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే ఉత్సవాలు

నర్సంపేట,మే1,ప్రజాజ్యోతి



ప్రపంచ కార్మిక పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటియు జెండాను ఆవిష్కరించడం జరిగింది . నర్సంపేట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు మే డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎండి మా షూక్ మాట్లాడుతూ. ఆనాడు శ్రమదోపిడి వ్యతిరేకంగా వేలాదిమంది కార్మికులు త్యాగం చేసి ప్రాణాలను అర్పించిన ఫలితంగా వారి రక్తంలో తడిసిన ఎర్రజెండాను ఎగరవేశారని,నేటి ఆనాటి మేడే కార్మికుల స్ఫూర్తితో, నేటి కార్మిక వర్గం శ్రమదోపిడికి వ్యతిరేకంగా,రాజ్యాంగ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గోనెల శ్రీనివాసు, రాయల పవన్ గోనెల నరేందర్, హనుమకొండ ప్రతాప్,ఎర్రం బాబు ,నాది రాజు ,తడుగుల క్రాంతి ,గొర్రె సతీష్ ,గాజుల శ్రీనివాస్ ,తేజ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులు మంజూరుపై అంగన్వాడీ టీచర్ల హర్షం

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు మే 1వ తేది నుండి వేసవి సెలవులు ప్రకటించింది. వేసవి సెలవుల్లో చిన్నారులు, గర్భిణీలు,బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ద్వారా గుడ్లు ఇతర సరుకులు సరఫరా జరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (టిఎస్జీఓస్ అనుబంధం) ములుగు జిల్లాఅధ్యక్షురాలు ఎనగందుల సునీత,అంగన్ వాడీ టీచర్లు,టిఎస్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు,జేఏసీ చైర్మన్ పోలు రాజు ఆధ్వర్యంలో గురువారం మంత్రి దనసరి అనసూయ సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శాలువా,పూలదండ, టోపీతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అంగన్వాడీ టీచర్లకు వేసవి సెలవులను మంజూరు చేసి టేక్ హోమ్ రేషన్ అమలు చేయడం చాలాసంతోషంగా ఉందని,అంగన్వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు రేగూరి సరోజ,అంగన్వాడీ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా నాయకులు కాంతాల మంజుల,మిద్దెమీది సుభద్ర, ఆర్.సంధ్యారాణి,మాధవి, లక్ష్మికాంత,సుగుణ,చంటి రజిత, వరలక్ష్మి, కవిత,వినోద,లత, రజిత తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రాయపర్తి మండలంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

# చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సుడిగాలి పర్యటన

### పలువురి కుటుంబాల పరామర్శ. ఆర్థిక సహాయం అందజేత



రాయపర్తి ,మే 01, ప్రజా జ్యోతి
మేడే కార్యక్రమాలలో పాల్గొని కర్షక కార్మిక సోదరులకు శు భాకాంక్షలు తెలిపిన ఎస్ ఆర్ ఆర్. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మడిపెద్ది పూలమ్మ, వడ్ల సోమయ్య, ఇటీవల అనారోగ్యం తో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. అలాగే రాయపర్తి మండలంలోని రాగన్న గూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సరికొండ యాకూబ్ రెడ్డి తండ్రి ముకుంద రెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి 50 కేజీల బియ్యం, 5 కిలోల నూనె నూనె క్యాన్ ను అందించిన శ్రీనివాస్ రెడ్డి. అలాగే రాయపర్తి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన సోమయ్య కుటుంబ సభ్యులను అయినవోలు దేవస్థానం ఉద్యోగి మైనద్దీన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం 5 కేజీల నూనే నిత్యవసరాలను నిత్యవసరాలను అందించారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో వివాహాలు జరిగిన వధువరులను ఆశీర్వదించి ఆశీర్వదించారు. తిరుమలాయ పెళ్లి మాజీ సర్పంచ్ వషాపాక కుమారస్వామి కుమారుని వివాహ రిసెప్షన్లు పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. అనంతరం మండలం మైలారం రాయపర్తి తో పాటు వివిధ గ్రామాలలో మేడే ఉత్సవాలలో పాల్గొని కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి పరుపాటి రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ మండల పార్టీ యూత్ నాయకులు ఎల్లస్వామి, చందు రామ్, సాయి గౌడ్, గూబ అశోక్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్ గౌడ్, చందు లక్ష్మణ్, ఐత రవి, బొమ్మెర అశోక్, రాజేష్, స్థానిక నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమళ్ళు, మాజీ ఉప సర్పంచ్ పయ్యాల కొమురుమాళ్ళు, పార్టీ నాయకులు అల్లోజు వేణు, చిన్నపాక శ్రీను, మహేందర్, సురేష్, వెంకటేష్, పణి కుమార్, మురళి, నవీన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్



టేకుమట్ల మే 01 ప్రజాజ్యోతి న్యూస్
మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను ఘనంగా అమాలి సంఘం అధ్యక్షులు రాజయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సురేష్, రామ్ రామచంద్రర్ మాదిగ,సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మారెపల్లి మల్లేష్ మాట్లాడుతూ చికాగో కార్మిక పోరాట అమరవీరుల స్ఫూర్తితో భారత కార్మిక వర్గం తమ హక్కులు,సౌకర్యాల కోసం,వేతనాల పెరుగుదల,కనీస జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని కార్మిక వర్గం బలమైన పోరాటాలు నిర్వహించాలి దేశంలో కార్మిక వర్గం మెరుగైన సౌకర్యాల కోసం పని దినాల,గంటల తగ్గింపు కోసం కార్మిక వర్గం పోరాటాలు చేస్తుంటే మరోపక్క మోడీ ప్రభుత్వం కార్పోరేట్, పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తూ,కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ,కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని దుయ్యబట్టారు.

కార్పొరేట్ సంస్థలైన ఇన్ఫోసిస్,ఎల్ అండ్ టి,జిందాల్,ఆదాని, అంబానీ సంస్థలు లాంటి వారు కార్మికుల శ్రమను దోచుకోవడానికి రోజుకు 12 లేదా 13 గంటలు పనిచేయాలని ప్రభుత్వాలపై ఒత్తిడి చేయడం ను తీవ్రంగా వ్యతిరేకించారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లాగా చేసి,ఆధునిక టెక్నాలజీ ఏ ఐ తో కార్మిక వర్గానికిఉరి తాళు గా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరణ చేస్తూ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ,కనీస వేతనాలను అమలు చేయకుండా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ప్రతి కార్మికుడి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని,హమాలి, ఆటో డ్రైవర్లకు,గిగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోటారంగ కార్మికులకు సంవత్సరానికి 12,000 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయడం లేదని అన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన పర్మనెంట్ ఉద్యోగం కోసం, ఉద్యోగ భద్రత కోసం పోరాటాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని చెప్పి,స్మార్ట్ సిటీ,డిజిటల్ ఇండియా,జన్ ధన్ యోజన,మేకిన్ ఇన్ ఇండియా లాంటి కొత్త కొత్త పేర్లు చెప్పి ఒక్కొక్క ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమం లో కార్మిక సంఘం మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ,కార్మిక సంఘం నాయకులు రామకుమార్ స్వామి, మచ్చ ప్రభాకర్, మారపల్లి రాజ కొమురయ్య, కొమురయ్య,సీనియర్ నాయకులు కట్ల లక్ష్మయ్య,నిమ్మల స్వామి,కసర వేణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి, మే 01, ప్రజా జ్యోతి



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన ఆశ వర్కర్ పెండోట నాగమణి శ్రీనివాస్ కూతురు యశస్విక - మణికంఠ చారీ వివాహం మదుర్ రెడ్డి గార్డెన్స్ లో గురువారం జరుగగా ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, సంతోష్ గౌడ్ రంగారెడ్డి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ వికెఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

తొర్రూరు, మే 1 (ప్రజా జ్యోతి)



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం మేడే సందర్భంగా తొర్రూరు డివిజన్ ఆఫీస్ ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా రీజనల్ ప్రెసిడెంట్ మోడెం వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు అన్ని విధాలు అండగా ఉండి ఏ ఆపద వచ్చినా అన్ని విధాల ప్రతి కార్మికునికి యూనియన్ అండదండలు ఉంటాయని,ఎవరికి ఇబ్బంది ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ చిలుముల శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి బందెల శ్రీనివాస్,విద్యుత్ కార్మిక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండలం లోని గ్రామాలలో ఘనంగా మేడే ఉత్సవాలు

రాయపర్తి, మే 1 ,ప్రజా జ్యోతి.



రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గురువారం స్థానిక బిసి హమాలీ సంఘము ఆధ్వర్యంలో తమ కష్టాన్నే పెట్టుబడిగా పెట్టి, చెమట చుక్కని చిందించి నెత్తురుని ధారపోసి ,తమ జీవితాలని త్యాగం చేసి భవిష్యత్ తరాలకు బాటలు వేసిన ప్రతి కార్మిక దేవుడికి కార్మిక దినోత్సవ (మేడే) కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు. పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, సాయి గౌడ్, ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్ గౌడ్, ఐత రవి, రాజేష్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సికెఎం హాస్పిటల్ లో ఘనంగా మే డే ఉత్సవాలు

వరంగల్ తూర్పు మే 01 ప్రజాజ్యోతి



వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని సికెఎం ప్రభుత్వ ఆసుపత్రి లో 139 వ మే డే సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నవరపు రమేష్ ఆధ్వర్యంలో ఆసుపత్రి హెడ్ నర్స్ రమణ ఈశ్వరి జెండాను ఆవిష్కరించారు ఇట్టి కార్యక్రమం లో యాకుబ్ కృష్ణ హాస్పిటల్ ప్రధాన కార్యదర్శి రాజు, శంకర్, రఘు, శోభ, రవీందర్, స్వరూప, సురేష్, కమలాకర్, పద్మ, స్వప్న, అఖిల్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

### బిజెపిలో భారీగా చేరికలు



వర్ధన్నపేట , మే 1(ప్రజా జ్యోతి): వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ జన్మదిన వేడుకలు వర్ధన్నపేట పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేటలోని నాటక కల సమితి ప్రాంగణంలో జరిగాయి. పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు అభిమానులు,హాజరైయ్యారు, వారి అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ గజ మాలతో వారిని సత్కరించి, కేక్ కట్ చేసిన ,బీజేపీ నాయకులు అభిమానులు. ఈ సందర్భంగా దివిటిపల్లి వాస్తవ్యులు బుంగ జ్యోతి రమణ వరంగల్ కాంటెస్టెడ్ ఎం పి మరియు 100 మంది దివిటిపల్లి గ్రామస్తులు బిజెపి పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, వర్ధన్నపేట మండల అధ్యక్షురాలు కొండేటి అనిత సత్యం, కౌన్సిల్ మెంబర్ మైస రాము,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు రాయపురం కుమారస్వామి, మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజు,సీనియర్ నాయకులు బొంపల్లి దేవేందర్రావు,వడ్లకొండ మణిదీప్,తేజ నాయక్, ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, ఐత రవి,మల్లెపాక అనిల్, ఎంపీ అనిల్, గిరిప్రసాద్ కొండేటి బాబు, కొండేటి శివ, వినోద్,యాకూబ్,దేవేందర్, బాబురావు,సోమిరెడ్డి, మహంత్, రాకేష్,ఆకోజు సాంబయ్య, అజయ్ సంపత్,రాజు, అశోక్,వివిధ సంఘాల,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు

**వాజేడు, మే 01, (ప్రజాజ్యోతి):**
కనీస వేతనాలు అమలు చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కార్మికుల హక్కుల కోసం పోరాడాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పార్టీ జెండా ఎగరవేసి మే డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని 40 గ్రామాలలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కార్మికుల చట్టాలను అమలు చేయకుండా సవరించాలని చూస్తున్నారని, పోరాడి సాధించుకున్న చట్టాలను, ప్రభుత్వాలు సవరణలు చేయాలనీ చుస్తే ఉరుకునేది లేదని, కార్మికుల హక్కుల కోసం పోరాడాలని,



రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయటం లేదని, పెన్షన్ లు, ఎన్సూరెన్స్ లు కూడా అమలు చేయటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జెజ్జరి దామోదర్, బచ్చల కృష్ణబాబు, బచ్చల సౌమ్య, శాంతకుమారి, ఆదినారాయణ, శాంత, ప్రవీణ, రమాదేవి, తదితరలు పాల్గొన్నారు.

# కెటిపిపి చెల్పూర్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 1.**
గురువారం రోజున139 వ దినోత్సవం సందర్భంగా మేడే వేడుకలు ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఆర్టిజన్ యూనియన్(%ఎ%-64) రీజనల్ కమిటీ అధ్యక్షులు కోల శ్యామ్



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం ఓదెలు హాజరై జెండా ఆవిష్కరణ చేయడం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్లం ఓదెలు మాట్లాడుతూ చికాగో అమరవీరుల త్యాగ ఫలితంగా ఈరోజు కార్మికులకు కార్మిక హక్కులు లభిస్తున్నాయని వారి రక్తంతో ఎరుపెక్కిన ఎర్రజెండా అప్పటినుండి ఇప్పటివరకు కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలియజేశారు. చికాగో అమరవీరుల త్యాగ ఫలితంగా 8 గంటల పని దినం కార్మికులకు లభిస్తే ఈరోజు కేంద్ర ప్రభుత్వం 4 కోడ్ ల పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తూ మళ్ళీ 12 గంటల పని దినాలకు పెంచుతుందని ఇది ముమ్మాటికి కార్మిక వ్యతిరేక చర్య అని దుయ్యబట్టారు. కార్పొరేట్ శక్తుల కోసం కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక లోకం పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కేటీపీపి రీజనల్ కార్యదర్శి గోపిరెడ్డి కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగినేని ధర్మారావు, మేకల రాజ్ కుమార్, బండారి నగేష్, పెరుక రాజేశ్వరరావు, సమీర్, సొల్లేటి సందీప్, చిట్టపు అశోక్ రెడ్డి, ఓరుగంటి రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంట మహేందర్ రెడ్డి, బొమ్మ కంటి పవన్, పిప్పాల శ్రీ పాల్, ఒంటేరు చందర్ తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో ఘనంగా మేడే వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి మే 01**
గణపురం మండల కేంద్రంలో మేడే వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. శ్రీ బాలాజీ ఐరన్ అండ్ హార్డ్వేర్ సమీపంలో హమాలీ కార్మికులు మేడిన పురస్కరించుకొని జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో




కోలేపాక సారయ్య సామర్ల ఐలయ్య, తిక్క కిరణ్ ,కొయ్యడ రమేష్, కోయిల కార్తీక్, ఆరాముల్ల సుమన్ ,జన్న కిరణ్ ,బోట్ల సుధాకర్, రొంటలా సురేష్, గుండాల భద్రయ్య అరేలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మే డే సందర్భంగా జెండా ఎగరావేసిన ఓసీ త్రి కార్మికులు

**గణపురం ప్రజాజ్యోతి మే 01**



గణపురం మండలం పరశురాంపల్లి గ్రామ పరిధిలో సింగరేణి ఓసీ త్రి ఏర్పడి ఐదు సంవత్సరాలు అవుతుంది ఓసీ లో పనిచేసే ప్రైవేట్ కార్మికులు నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్. అధ్యక్షులు మాచర్ల కనకయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు దిడ్డి బాలకృష్ణ పటేల్ బుర్ర శంకర్ గౌడ్ మొదటి సారి (మే డే) పురస్కరించుకొని కార్మికులు ఉత్సాహంగా జెండా ఎగరవేశారు. ఓసీ త్రి లో నూతనంగా ఏర్పడిన యూనియన్ కార్యవర్గం, కార్మికులు పాల్గొన్నారు.

### వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం ప్రజాజ్యోతి మే 01**



భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో 100% పదవ తరగతి ఫలితాలు

### మండలంలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులు




**వర్ధన్నపేట, మే 1(ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మండలం ల్యాబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 100% పదవ తరగతి ఫలితాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విభాగంలో మండల ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని పాఠశాల ఆవరణంలో మొదటి మూడు స్థానాల్లో వచ్చిన విద్యార్థిని విద్యార్థులు సంఘ జయశ్రీ, పబ్బోజు సుమిత్, పబ్బోజు మధుప్రియ లను పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపి,కేక్ కట్ చేసి, మిఠాయి పంచుకొని ఘనంగా వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్ ఉపాధ్యాయులు, బాలకిషన్, వెంకటస్వామి, నాగరాజు, భూక్య హరిలాల్, శివకుమార్, జలగం రఘువీర్, ప్రభాకర్ లు,ఆప్ కమిటీ చైర్మన్ సునీత ,విద్యార్థుల తల్లిదండ్రులు నరసయ్య , శ్రీనివాస్ ,సుహాసిని , సంపత్ , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## గణపురంలో గాలివాన బీభత్సం..

### నేలరాలిన మామిడి.. సుమారు 6 లక్షల నష్టం

**గణపురం ప్రజాజ్యోతి మే 01**



గణపురం మండలంలో బుధవారం రాత్రి గాలివాన బీభత్సానికి భారీ నష్టం వాటిల్లింది. గాంధీనగర్ గ్రామానికి చెందిన రత్నం బాబుకు చెందిన 5 ఎకరాల మామిడి తోట కోత సమయానికి గాలివాన రావడంతో మామిడి కాయలు మొత్తం నేల రాలాయి. దీంతో సుమారు రూ.6 లక్షల నష్టం వాటిల్లిందని రైతు బాబు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంటకు ప్రభుత్వం పంటను పరిశీలించి నష్ట పరిహారం అందజేయాలని వేడుకున్నారు.


## పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి సన్మానం



**వెంకటాపురం,మే 01(ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచన మేరకు మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన గుడిమెట్ల లిఖిత(570),ద్వితీయ స్థానంలో నిలిచిన సిహెచ్ లక్ష్మీప్రసన్న(569),ఎస్ శ్రీజల్ (569)తృతీయ స్థానంలో నిలిచిన టి రోహిత్(553),వారి తల్లిదండ్రులను,ప్రధానోపాధ్యాయులను గురువారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి సీతక్క సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి శ్రీనివాస్, సిహెచ్ శేషనరసింహారావు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను బాధితులకు అందజేత

**వాజేడు, మే 01, (ప్రజాజ్యోతి):**



ములుగు జిల్లా వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొద్ది రోజుల క్రితం మొబైల్ ఫోన్ లను పోగొట్టుకున్న నలుగురు బాధితులు వాజేడు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వారి మొబైల్ లను ట్రేస్ చేసి రికవరి చేసుకొని తిరిగి బాధితులకు మొబైల్ లను ఎస్ఐ రాజ్ కుమార్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. మొబైల్ లను పోగొట్టుకున్న బాధితుల వివరాలు ఈశ్వరి కి చెందిన వివో మొబైల్ విలువ 16 వేలు, రాజబాబు కు గల రియల్ మీ మొబైల్ విలువ 15 వేలు, శ్రీనివాస్ రియల్ మీ మొబైల్ విలువ 15 వేలు, కోటేష్ రెడ్ మీ మొబైల్ 14 వేల రూపాయలు విలువ గల మొబైల్స్ అన్నింటిని తిరిగి బాధితులకు అందజేశారు. అనంతరం ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా బాధితులు తమ మొబైల్ ఫోన్ లను పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించవలసిందిగా కోరారు.

## సమ్మర్ క్రీడల క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- కోచ్ ఉయిక నవీన్(ఎంఏ,ఎంపిఈడి)**

**వాజేడు, మే 01, (ప్రజాజ్యోతి):** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మర్ క్రీడల క్యాంప్ ను ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడల అధికారి తుల రవి ఆదేశాలతో వాజేడు మండలంలోని కోయవీరాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగాణంలో వాలీబాల్ ఫిట్ నెస్ పై 14 సంవత్సరాల లోపు ఉన్న బాల, బాలికలకు సమ్మర్ క్రీడా క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోచ్ ఉయిక నవీన్ తెలిపారు. ఈ సమ్మర్ క్రీడా క్యాంప్ ను ఈనెల 1వ తేదీ నుండి జూన్ 6 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంప్ లో పాల్గొన్న బాల, బాలికలకు జిల్లా కలెక్టర్, క్రీడల అధికారి చేతులమీదుగా సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గల తల్లిదండ్రులు మీ చిన్నారులను సమ్మర్ క్రీడా క్యాంప్ లో పాల్గొనేల ప్రోత్సహించాలని కోరారు.



# చికాగో అమరవీరుల స్పూర్తితో పోరాడుదాం

### మేడే వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి

**బయ్యారం మే 1 ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. మండలంలో సిపిఐ ఎంఎల్ న్యడెమొక్రసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు. అమరుడు కామ్రేడ్ తుడుం రామన్న స్థూపంపై తుడుం వీరభద్రం, తెలంగాణ అమరవీరుల స్తూపం పై మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి భిక్షం, కాచన పల్లి అమరవీరుల స్థూపం పై కామ్రేడ్ ఊకే పద్మ జెండాల ఆవిష్కరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ ఊకే పద్మ, రామగిరి బిక్షం లు మాట్లాడుతూ 1886 చికాగో కేంద్రంగా పెట్టుబడిదారీ వర్గం మీద పని గంటల తగ్గింపుపై శ్రామిక వర్గ తిరుగుబాటు సందర్భంగా ఆరుగురు కార్మికుల అమరత్వం చరిత్రలో జెండా ఎరుపెక్కిందని వారన్నారు. నాటినుండి నేటి వరకు కార్మిక వర్గం పోరాడిదినంగా మేడే ను సృష్టించిన నాటి వీర చికాగో కార్మికులకు జోహార్లు అర్పించారు. నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ నరేంద్ర మోడీ ఫాసిస్ట్ పాలన కార్మిక హక్కులను నాలుగు లేబర్ కోడలు వివరిస్తూ కార్మికులను కాల రాశారు. రైతంగానే నడ్డి విరిచే నల్ల చట్టాలు వివిధ వర్గాలను శాపంగా మారాయ న్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను దేశ సంపదను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేషన్ సంస్థలకు చేసి వారి రక్షణ కోసం లాభాలను పెంచుకొనుటకు మోడీ కార్పొరేట్ వ్యక్తులకు ప్రతినిధిగా ఉన్నాడనివారు తీవ్రంగా విమర్శించారు. అధికార మార్పిడి జరిగే



77 ఏళ్లు తర్వాత కూడా దేశంలో కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత లేదు. న్యాయమైన సమస్యలపై పోరాడే ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరనిబంధాన్ని ఉపయోగిస్తూ ఫాసిస్ట్ చర్యలకు కొనసాగిస్తున్నది అర్బన్ నక్సలైట్ పేరుతో ఊపా కేసులు పెడుతుంది. గారి పేరుతో ఆదివాసి గిరిజనులను హత్య చేసి అడవుల నుండి కాలు చేసి ఖనిజ సంపాదన అడవులను కార్పోరేట్ శక్తులకు అప్పగించాలని పుట్టలు చేస్తుంది ఇలాంటి పరిస్థితులలో కార్మికులు, కర్షకులు ,రైతులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలలో అందరూ చికాగో అమరవీరుల స్పూర్తితో ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్ ,ఏపూరి వీరభద్రం, వీరబోయిన ఐలయ్య, సంగన్న ,మునీందర్,నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# కులగణన చరిత్రత్మకమైన నిర్ణయం

### దేశ ప్రధాని మోడీ చిత్రపటానికి పలాభిషేకం

**పాలకుర్తి మే 01/ ప్రజాజ్యోతి**
కేంద్ర ప్రభుత్వం కుల గణన నిర్ణయంన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆమోదం చరిత్రాత్మకమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మండల అధ్యక్షులు మరం రవికుమార్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కుల గణనకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన కులగనన తీర్మానాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆమోదం తెలపడం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాజపా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న కుల గణన నిర్ణయం దేశ చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగినదని ఈ నిర్ణయం ఆధారంగా ఎస్సీ ఎస్టీ బీసీ పేద మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ పరంగా విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాధాన్యత పెరుగుతుందని, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని అన్నారు రెండు శాతం ఉన్న అత్యధిక ధనవంతుల నుండి దేశం మధ్య తరగతి ప్రజల



చేతులలో పాలించబడి ప్రపంచంలోని అత్యంత బలీయమైన శక్తిగా ఎదు గుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ వేల్పుల దేవరాజు పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్,మాజీ ఎంపిటిసి కొడిశాల యాదగిరి, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్, మహిళా నాయకు రాలు కడుదుల మానస, పోశయ్య,ఉపేందర్, నజీర్ వేమునూరు శ్రీనివాస్, ఎనుతుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నాలచ్చయ్యను పరామర్శించిన సిపిఐ(ఎం) నేతలు

**మరిపెడ,మే01(ప్రజాజ్యోతి)**
సీనియర్ జర్నలిస్టు,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య



ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి నాగయ్య,జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ లు ఆకాంక్షించారు. రోడ్డు ప్రమాదానికి గురై మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో విశ్రాంతి పొందుతున్న లచ్చయ్యను గురువారం వారు లచ్చయ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టు వృత్తితోపాటు విధి నిర్వహణలో భాగంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. త్వరగా కోలుకోలు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఆయనను పరామర్శిస్తూ కోరారు. వారి వెంట సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య,పార్టీ ఆర్గనైజర్ బానాల రాజయ్య, తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి

**గణపురం ప్రజాజ్యోతి మే 01**



గణపురం మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన హర్షణపెల్లి పుష్ప రాజేశ్వరరావు కుమార్తె శ్రీలత వెడ్స్ అజయ్ కుమార్ వివాహ వేడుకలకు గురువారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహా రావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, అమ్మ రాజు తిరుపతి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

**గాయపర్తి,మే01, ప్రజా జ్యోతి.**
భారతీయ జనతా పార్టీ రాయపర్తి మండల శాఖ ఆధ్వర్యంలో రాయపర్తి బస్టాండ్ సెంటర్లో మండల పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో స్వాతంత్రం వచ్చినప్పటినుండి భారతదేశంలో కుల గణన జరగలేదని కానీ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుల గణనకు క్యాబినెట్లో ఆమోదం తెలపడం జరిగింది.భారత దేశంలో బడుగు బలహీన వర్గాలకు అభ్యుదయం వైపు అడుగులు వేయాలని భారతీయ జనతా పార్టీ బలంగా కోరుకుంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేయడం జరిగిందని అన్నారు .ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ మండల నాయకులు మందపురి రాజు,



యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ యువమోర్చా నాయకులు బండారు దినేష్ జక్కుల సందీప్ యాదవ్ కార్యకర్తలు నరేష్ శివ నేత్ర రాజు వెంకటేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**వర్ధన్నపేట, మే 1 (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట, ఐనవోలు మండలాల పరిధిలోని 87 మంది లబ్ధిదారులకు 27లక్షల 50వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ...సిఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే, ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మార్కెట్ చైర్మన్ నరకడు వెంకటయ్య, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,



మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట, ఐనవోలు మండలాల పరిధి లోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర, జిల్లా, మండల టౌన్ గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పోరాటాలతోనే కార్మిక సమస్యలు పరిష్కారం

**సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ**



**వెంకటాపురం,మే01 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని మేడేస్ఫూర్తితో కార్మికులు పోరాడాలని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ అన్నారు.గురువారం మండల కేంద్రంలో 139వ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి దుర్గమ్మ సెంటర్ వరకు మే డే వర్ధిల్లాలంటూ ప్రధాన మార్గం వెంట భారీ సంఖ్యలో కార్మికులు ర్యాలీ చేపట్టారు.అనంతరం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాలను ఎగరవేశారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన సాంబశివ మాట్లాడుతూ..చికాగో నగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన వీరోచిత పోరాటంలో వేలాదిమంది కార్మికులు అసువులు బాసిన సందర్భంగా ఆనాడు కార్మికుల హక్కులకు గుర్తుగా ఎర్రజెండా వెలసిందని అన్నారు.ఆ పోరాటం కాలక్రమేనా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టిందని,కార్మికులతో 24 గంటలు పనిచేసే దాస్య సుంకలాలనుండి కార్మిక వర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మే డే అని తెలిపారు.ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..దేశంలో ఉగ్రవాదం పెరిగిపోతుంటే నిఘా వ్యవస్థ ఏం చేస్తుందని ఎద్దేవా చేశారు.దేశ సమస్యను పట్టించుకోని బిజెపి ప్రభుత్వం మండల కేంద్రంలోని కర్రెగుటను 24 వేల మంది పోలీసులతో చుట్టుముట్టమని చెబుతుందన్నారు.కర్రెగుటలు ఆక్రమిత కాశ్మీర్లోది కాదని భారత దేశంలోనే ఉన్నదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి గ్యానం వాసు,మండల కమీటీ సభ్యులు,కట్లా నరసింహ చారి,కుమ్మరి శీను,కోగిల మాణిక్యం,వాయిలాల పోశాలు,రాంబాబు,కాపుల వెంకటేశ్వర్లు, చిట్టెం ఆదినారాయణ,మడకం శివాజీ,పండా శీను,ప్రముఖ వ్యాపారి గుర్రం పుల్లారావు,జొన్నల నాగేశ్వరావు సిఐటియు నాయకులు రమణ,సడాలు,రత్నకుమారి,జనగం శ్రీను,ముదిబాక వీరబ్రహ్మం,సత్యనారాయణ, సంద్ర సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**రఘునాథపల్లి, మే 1( ప్రజాజ్యోత)**



ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా సిపిఐ,ఏఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి జెండాను ఆవిష్కరించి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.అదేవి దంగా గబ్బెట,కంచనపల్లి కోడూ రు,బానాజీ పేట,నారాయణపు రం,ఇబ్రహీంపురం,కుర్చపల్లి, ఖిలాషాపురం,మేకల గట్టు గ్రామాలలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మడికంటి సోమన్న గొరిగే సోమయ్య,జనగాల అంజయ్య,వెంకటేశ్వర్లు, సాధం అశోక్,కాయితాల రాములు, పండుగ మల్లేశం,కోన్ రెడ్డి, నర్సిరెడ్డి,సురుగు రమేష్, బిర్రు నాగేష్,తుడి రేణు బాబు, శ్రీనివాస్,బుచ్చన్న, పసుల దానియెల్,కందుకూరు మల్లేశం, నాల్కపల్లి దావీదు, చిట్యాల ఉప్పలయ్య, ఇటికాల అమ్మాజీ, అడ్డూరి శ్రీనివాస్,శాడ ఎల్లయ్య, ఉడుముల జయమ్మ, కావటి కీర్తిక,ముప్పిడి ఎల్లయ్య, శాట్ల మధు తదితరులు పాల్గొన్నా రు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీషులో ప్రతిభ

**మహాముత్తారం,మే 1. ప్రజాజ్యోతి**
బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షలలో జడ్పీహెచ్ఎస్ మహాముత్తారం విద్యార్థులకు అన్ని సబ్జెక్ట్ ల కంటే ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎక్కువ మార్కులు వచ్చాయని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రతి విద్యార్థి 90కి పైగా మార్కులు సాధించడం గొప్ప విషయమని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఇంగ్లీష్ భాషలో తక్కువ కాదని నిరూపించారు.దీనివల్ల గ్రామీణ ప్రాంత తలిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. మీ పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మహాముత్తారం,మే 1. ప్రజాజ్యోతి**
ములుగుపల్లిలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన బోనాల సంతోష్ కుటుంబానికి 25 కేజీల రైస్ బ్యాగ్ మరియు 1000 రూపాయలు ఆర్థిక సాయం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు భూతం మధుకర్ అందజేశారు. వారితోపాటు లేళ్ల జక్కయ్య మంతెన రఘు చిర్ర సింహాద్రి చిర్ర నరేష్ కొర్రల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను సన్మానించిన ఎమ్మార్వో శ్రీనివాస్

**మహాముత్తారం.మే 1. ప్రజాజ్యోతి**
బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దొబ్బలపాడు మోడల్ స్కూల్ విద్యార్థులను ఎమ్మార్వో దండు శ్రీనివాస్ సన్మానించారు.సాహితీ 544/600 రుషిత 538/600 వంశీ 527/600 హరీష్ 516/600 లను సన్మానించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవి ఉపాధ్యాయ బృందం రవీందర్ పూర్ణచందర్ పిఈటి తిరుపతి తలిదండ్రులు రమణకర్ రమేష్ లు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 1.**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రజా భరోసా వాలీబాల్ క్రీడలు పలిమెల మండల కేంద్రంలో గురువారం ఘనంగా ముగిసాయి. ఈ క్రీడా పోటీల్లో చత్తీస్గడ్, బీజాపూర్, మహారాష్ట్ర, గడ్చిరోలి, క్రీడాకారులతోపాటు ములుగు, భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు పాల్గొనగా ములుగు జిల్లా వ[స్రా మండలం రంగాపూర్ జట్టు విజేతగా నిలిచింది. మహదేవ్పూర్ మండలం అంబటిపల్లి జట్టు విజేతగా రన్నరప్ గా నిలవగా, మూడవ స్థానం లో భూపాలపల్లి జట్టు నిలవగా, మహారాష్ట్ర గచ్చిరోలి జిల్లా గుమ్మలకొండ జట్టు కన్సోలేషన్ బహుమతి గెలుపొ%శీ%దింది . విజేతలుగా నిలిచిన జట్లకు నిలిచిన జట్లకు ట్రోఫీలు, మెడల్స్, మెమొంటోలతో పాటు నగదు బహుమతిని ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే గారు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు సక్సెస్ కృషి చేసిన పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు.క్రీడల వల్ల యువతలో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం, ఏకాగ్రత పెరుగుతుందని, అటవీ గ్రామాల్లో ఉన్న యువత ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడలు ఉపయోగపడతాయని, క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోవాలని, క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. అంతకుముందు పలిమెల మండలంలోని వివిధ గ్రామాల యువతకు ఎస్పీ గారు వాలీబాల్ కిట్ లను అందించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, %ూ×% లు రమేష్, మహేంద్ర కుమార్, తమాషా రెడ్డి, వాలీబాల్ మ్యాచ్ రేఫరిలు వెంకటేశ్వర్లు, హనుమంతు, శేఖర్, నవీన్ పోలీసు సిబ్బంది, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులు కార్మికుల పొట్ట కొడుతున్నారు

**పాలకుర్తి మే01/ ప్రజా జ్యోతి**
కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల కొట్టకూడుతునని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాసిజానకి వ్యతిరేకంగా కార్మిక లోకం ఏకం కావాలని సిపిఐ ( ఎం ఎల్ ) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా తెలిపారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మే డే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు సిపిఎం , సిఐటియు నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం పై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని తెలిపారు. కార్మికుల హక్కులను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వం పై పోరాటం చేస్తున్నామని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు ప్రజలు



అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. సిపిఐ ( ఎమ్మెల్ ) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, రాష్ట్ర కమిటీ సభ్యులు సొంబయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని విమర్శించారు.. కార్మికుల జీవన ఉపాధిని దెబ్బతీస్తూ కనీస వేతనాలు అమలు కాకుండా దుర్మార్గ చర్యలకు పాల్పడుతున్నారని మే డే స్ఫూర్తితో బలమైన ఐక్య ఉద్యమాలను. నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం మాసంపల్లి నాగయ్య, ఎదులూరి మదర్, బెల్లి సంపత్ మూస్కో ఇంద్రారెడ్డి, సోమ అశోక్ బాబు, అంబటి సోమయ్య, ఎనక తల వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత జిల్లా కమిటీ సభ్యులు జీడి సోమయ్య, తాళ్లపల్లి మల్లయ్య, ఏఐసిటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి శ్రీనివాస్, కొనకటి కళింగరాజు గాయాల బాబు, తూర్పాటి సారయ్య, అల్లూరి రవిచంద్ర, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# "ముదిరాజు" లను బిసి-ఏ లో చేర్చండి.!

## -తెలంగాణ ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్

సంగెం/గీసుగొండ,మే01(ప్రజాజ్యోతి):50 ఏళ్ల నిండిన ప్రతి ఒక్క ముదిరాజు బిడ్డకు పింఛన్ ఇవ్వాలని ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజు అన్నారు.13 రోజుల ముదిరాజుల ఆత్మ గౌరవ పాదయాత్రలో భాగంగా దారం యువరాజు ముదిరాజ్ గొర్రెకుంటకి చేరుకోగా బాణసంచలతో ఘన స్వాగతం పలికిన గొఱ్ఱెకుంట ముదిరాజ్ లు అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా దారం యువరాజు ముదిరాజ్ మాట్లాడుతూ..ముదిరాజ్ కులస్తులను బిసి.డి నుండి బీసీ.ఏ లోకి మార్చాలని అన్నారు.అదేవిధంగా ముదిరాజు కులస్తులకు ప్రతి సంవత్సరానికి రూపాయలు వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని,చెరువు కుంటల పై మత్స్య సంపద పై తెనుగు/ముత్తరాశి/ముదిరాజు,బెస్తా,గంగపుత్ర,గుండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీచేయాలని కోరారు.మత్స్యకారుల అభివృద్ధి కోసం వెయ్యి కోట్లు నిధులు మంజూరు చేసి 75% సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలని అన్నారు.తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం కో-ఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే



ఎన్నికలు జరిపి చైర్మన్ పాలకమండలిని నియమించాలని కోరారు.50 సంవత్సరములు నిండిన చేనేత కార్మికులకు గౌడ కులస్తులకు ఇచ్చినట్టుగానే ముదిరాజు మత్స్యకారులకు కూడా ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ముదిరాజ్ కులస్తులు విద్యలో ఎంతో వెనుకబడి ఉన్న కారణంగా ముదిరాజుల కోసం ప్రభుత్వం ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు.ఉచితంగా ఇస్తున్న చేప పిల్లల పంపిణీ పథకం 100% మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టాలని,సమానమైన నగదును సొసైటీలకు అందజేయాలని కోరారు.రాజకీయ రంగంలో ముదిరాజు కులస్తులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని,తెలంగాణ శాసనమండలిలో మూడు స్థానాలు రాజ్యసభలో ఒక్క స్థానం మరియు దాదాపు 10% కార్పొరేషన్లలో ముదిరాజులకు చైర్మన్గా నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గొర్రెకుంట కుల పెద్దమనిషి కందుల నారాయణ,మత్స్య శాఖ అధ్యక్షులు కందుల అశోక్,మహిళా అధ్యక్షురాలు కళావతి, విజయ,చిన్న రాజు,ఎల్లయ్య,రాజేష్,రమేష్ ,శివశంకర్,చిన్న రాజేష్, శ్రీకాంత్,లావణ్య, పోషలు, సౌందర్య, వనమాల, సుమలత, మురళీ,ప్రభు,రాంసాగర్ క్రిష్ణ,భిక్షపతి,వెను పాల్గొన్నారు

# మండలంలో మేడే జెండా ఎగరవేత

**మహాముత్తారం.మే 1. ప్రజాజ్యోతి**



మండల కేంద్రంలో బుధవారం మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా హమాలి సంఘం ప్రెసిడెంట్ తడన్ల కృష్ణమూర్తి జెండాఎగరవేశారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో లింగమల్ల సదవలి రావు మినీ గూడ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాధారవు మల్లయ్య తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల తిరుపతిరెడ్డి గంధం వెంకటయ్య రాధారవు పోచయ్య దుగ్యాల బాపు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలి

**భూపాలపల్లి టౌన్,ప్రజా జ్యోతి, మే 1**



139వ మేడే ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక కొమురయ్య భవన్, భగత్ సింగ్ కాలనీలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చికాగో కార్మిక అమరవీరుల గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలని కోరారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయడం చాలా బాధాకరం అన్నారు. ప్రైవేట్ పరిశ్రమలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బ్రిటిష్ ప్రభుత్వంలో సాధించిన కార్మిక హక్కులను బిజెపి ప్రభుత్వం కాల రాస్తుందని అన్నారు. ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలి కోరారు. ఉద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కార్మికుల హక్కుల కోసం సిపిఐ ఎల్లప్పుడు పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు,నేరెళ్లజోసెఫ్,జోగేష్,మల్లయ్య,రమేష్,రవి, గంప రాజు, రవీందర్,పొనగంటి లావణ్య,గోలి లావణ్య, పద్మా,రజిత,రాజేశ్వరి, శ్రావణి, భారతీ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మేడే వేడుకలు

**వరంగల్ సిటీ, మే 01 (ప్రజాజ్యోతి):**



నగరంలోని లక్ష్మీ టాకీస్ వద్ద టీఆర్ సిపిటియు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెల్దండి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మేడేను ప్రపంచ దేశాలు, కులాలకు మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ కార్మికుల పండుగ అని అన్నారు. దోపిడి దారుల దౌర్జన్యాలకు కార్మికులకు హక్కులు కావాలని ప్రాణాలను సైతం అర్పించి సాధించిన హక్కుల దినోత్సవం మేడే అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త లేబర్ చిట్టాలను మా టి ఆర్ సి పి టి యు వ్యతిరేకిస్తుంది. 2020 కార్మిక చట్టాలు కేవలం పెట్టుబడి దారులకు మాత్రమే లాభం చేసేలా ఉన్నాయి. వాటిని వ్యతిరేకించకపోతే రేపు మరొక బ్రిటీష్ పాలన వచ్చే అవకాశం ఉంది. మే 20న దేశవ్యాప్త సమ్మెకు ఇచ్చిన పిలుపును స్వాగతిస్తూ మా టి ఆర్ సి పి టి యు అన్ని సంఘాలతో కలసి కార్మికుల హక్కుల సాధన కోసం ప్రయత్నం చేయడంతో పాటు నిరసనలో పాల్గొంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన డ్రైవర్లకు ఇస్తామన్నా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఆర్సిపిటియు రాష్ట్ర అధ్యక్షుడు వెల్దండ నాగరాజు, ఉపాధ్యక్షుడు ఇబ్రహీం, హనుమకొండ జనరల్ సెక్రటరీ శ్రీధర్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు సాయి, జిల్లా అధ్యక్షుడు హరీష్, ఉపాధ్యక్షుడు నయీం, సభ్యులు రాకేష్, శివ, రవి, చందు, సందీప్, కిరణ్, సామ్రాట్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే జెండా ఆవిష్కరణ



**శాయంపేట మే 1 ప్రజా జ్యోతి :**
గురువారం మే డే సందర్భంగా మండల కేంద్రంలో తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగర సాంబయ్య మేడే జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 షికాగోలోని హే మార్కెట్లో జరిగిన ప్రదర్శనే ఈ మేడే పుట్టుక అని అన్నారు. భారత స్వాతంత్రం కోసం అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని మండిపడ్డారు. భారత స్వతంత్ర సాధన కోసం లేని వాళ్ళు ఈరోజున పరిపాలన చేస్తూ ఉన్న విషయాన్ని గమనించాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత ప్రజలకు భారత ప్రజలు కార్మికుల హక్కులను రద్దు చేస్తూ. ప్రభుత్వ రంగ పరిశ్రమలను సంస్థలను పాలకులు వారి తాబేదారులకు అప్పనంగా అప్పగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంస్థ రంగంలోని పరిశ్రమలకు రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని అలాంటి పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వాలు అప్పజెప్పున్నాయని అన్నారు. కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ బీసీ లకు చట్టబద్ధంగా ఉన్న రిజర్వేషన్లను లేకుండా చేస్తున్నారని గత పది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వము ఒక పరిశ్రమ గాని భారీ నీటి ప్రాజెక్టు గానీ నిరుద్యోగ సమస్యను తీర్చడంలో విఫలమయ్యారని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మే డే వేడుకలు

**శాయంపేట మే 1 ప్రజా జ్యోతి :**
మండల కేంద్రంలో మేడే వేడుకలను కార్మికులు నాయకులు ఘనంగా జరుపుకున్నారు. క్రీస్తు శేషులు అరికె శ్రీహరి స్తూపం వద్ద మామిడి రాజమణి కార్మిక జెండా ను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వంగల నారాయణ రెడ్డి, మాజీ పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ రేణిగుంట్ల సదయ్య, శాయంపేట మాజీ సర్పంచ్ కందకట్ల రవి, అరికే రాజేశ్వరి, మారపెల్లి క్రాంతి కుమార్, చింతల భాస్కర్, వంగరి సాంబయ్య, భారతం రాజశేఖర్, భార్గవి రాకేష్, మారపల్లి సుధాకర్, శంకరాచారి, రాజేందర్, విజయ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధిలో అసలైన భాగస్వాములు శ్రామికులే



**శాయంపేట మే 1 ప్రజా జ్యోతి:**
అభివృద్ధిలో అసలైన భాగస్వాములు శ్రామికులని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిరుపేద కార్మికులకు పండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభాలే ధ్యేయంగా అతి తక్కువ వ్యయంతో కార్మికులను వెట్టి చాకిరి చేయిస్తున్న యాజమాన్యంపై పోరాటాలు చేసి రోజువారి పని దినాన్ని 8 గంటలకు అమల్లోకి తెచ్చి న ఘనత కార్మికుల ఐక్యతకు నిదర్శనం కార్మికుల కర్షక రైతు కూలీలకు అండగా ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల కు పెంచిన దినసరి కూలి 300 రూపాయలను వెంటనే అమలులోకి వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, దుబాస్ కృష్ణమూర్తి మారేపల్లి రాజు కట్టయ్య బాసని రవి మార్కండేయ ప్రపంచ రెడ్డి అక్కపాక రాజు రాము పరమేశ్వర్ రమేష్ కోల శీను వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సహ బహుమతులు

**వి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు**

**మొలుగూరి ఉమా యాకన్న**

పాలకుర్తి మే 01 / ప్రజా జ్యోతి/ మండలంలోని ఎస్ఎస్సి 2024,25 సంవత్సరములో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు రెసిడెన్షియల్, మహర్షి విద్యా మందిర్ చెన్నూర్ విద్యార్థులకు10016 15 మంది విద్యార్థులకు గురువారం అందజేయడం జరిగిందని తెలిపారు. ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మండలంలోని ప్రతి పాఠ శాలలో ప్రతి విద్యార్థికి గొడుగులు అందజేశామని, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మా సేవలు అందిస్తామని తెలిపారు.



## కార్మిక వర్గ రాజ్య స్థాపనే ధ్యేయం

**- పనాస ప్రసాద్**

**వరంగల్ సిటీ, మే 01 (ప్రజాజ్యోతి):**




మేడే స్ఫూర్తితో కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు పనాస ప్రసాద్ కార్మికులకు పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా గురువారం నగరంలోని పాత రామా టాకీస్ వద్ద ఏఐటీయూసీ జెండాను ఎగురవేసి ఘనంగా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రామా టాకీస్ నుండి బీటు బజార్ మీదుగా మేదరి వాడ నుండి వరంగల్ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా పనాస ప్రసాద్ మాట్లాడుతూ దోపిడీలు, అంతరాలు, కష్టనష్టాలు లేని సమాజం కోసం పోరాటాలను తీవ్రం చేసి సోషలిస్టు వ్యవస్థను ఏర్పాటు చేసే వరకు అలుపెరుగని ఉద్యమాలు చేయాలని అన్నారు. మేడే స్ఫూర్తితో అన్ని వర్గాల కార్మికులు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని అంతిమంగా సోషలిస్టు సమాజమే లక్ష్యంగా కార్మికులంతా ఐక్యంగా కదలాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిరు సోమల్లు, గొల్లపల్లి రమేష్, సోమయ్య, గట్టుమల్లు, రమేష్, సుధాకర్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## పూసల కుల అధ్యక్షులు గా కోల రమేష్

భీమదేవరపల్లి మే 1 ప్రజా జ్యోతి



పూసల కుల అధ్యక్షులు గా కోల రమేష్ ఎన్నుకున్నట్లు కుల సంఘ నాయకులు తెలిపారు. గురువారం మండలంలోని ముల్కనూరులో ఏర్పాటుచేసిన పూసల కులస్తులు ఏకగ్రీవంగా అధ్యక్షునిగా కోల రమేష్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. మండలం పూసల కులస్తుల మండల కమిటీ ఎన్నిక చేయడం జరిగినది పూసల కులస్తుల హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి సంపత్, ప్రధాన కార్యదర్శి పన్నీరు రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. భీమదేవరపల్లి మండలం పూసల కుల అధ్యక్షులు గా కోల రమేష్,ప్రధాన కార్యదర్శి గా ముదరకోల ఐలయ్య,ఉపాధ్యక్షులు ముదర కోల సురేందర్ లతోపాటు తదితరులనుఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## అంగరంగ వైభవంగా మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**శాయంపేట మే 1 ప్రజా జ్యోతి :**
శాయంపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ శివ మార్కండేయ స్వామి 12వ, వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఆలయాన్ని 12 సంవత్సరాల క్రితం నెలకొల్పినట్లు ప్రధాన అర్చకులు గణేష్ తెలిపారు. గురువారం రోజు శివాలయం, శ్రీదేవి, భూదేవి, శివ మార్కండేయ ఆలయాలకు ధూప దీప నైవేద్యాలు సమర్పించినట్లు తెలిపారు. బుధవారం రోజు అంకురార్పణ చేసినట్లు తెలిపారు గురువారం గణపతి పూజ, రక్షాబంధనం ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. స్వామివార్లకు శ్రీ చక్ర అబ్జయ రాధ మండలం, మూలమంత్రం, ధ్వజారోహణం చేసినట్టు తెలిపారు. శు క్రవారం రెండవ తేదీ, అభిషేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా గణేష్ కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, రాష్ట్ర కార్మికుల మినిమం వేజెస్ అడ్వైజరీ మెంబర్ బాసాని చంద్రప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

